వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 03 మే 2023

## పేదవాడి సొంతింటికలను నెరవేర్చాలి - ఆర్‌డిఓ


సమావేశంలో మమాట్లాడుతున్న ఆర్‌డిఓ శ్రీనివాసులు

రాజుపాళెం,మే02,ప్రభాతవార్త.

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదవాడి సొంతింటికళ కార్యక్రమంను విజయవంతం చేస్తూ లబ్దిదారుల ఇళ్ళను నిర్మించి కార్యక్రమంను విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను జమ్మలడుగు ఆర్‌డిఓ శ్రీనివాసులు తెలిపారు.మండలంలో జరుగుతున్న భూరీసర్వే పనులు ఎలా జరుగుతున్నాయని సర్వేయర్‌లను,ఇఆర్‌ఓలను అడిగి తెలుసుకున్నారు.టంగుటూరు గ్రామంలో లబ్దిదారులతో మాట్లాడారు.ఈకార్యక్రమంలో తాసిల్దార్ ఇంద్రారాణి,ప్రత్యేక అధికారి రాఘవేంద్రకుమార్,ఎంపిడిఓ సయ్యదున్నీసా,డిప్యూటి తాసిల్దార్ వెంకటసాయినాధరెడ్డి,వైసిపి నాయకులు గౌతంరెడ్డి,

## మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు పరిశీలించిన ఆర్డీఓ


పనులు పరిశీలిస్తున్న ఆర్డీఓ

మదనపల్లె, మే 2 ప్రభాతవార్త :

మదనపల్లె సమీపంలోని ఆరోగ్యవరం వద్ద నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను మంగళవారం ఆర్డీఓ ఎంఎస్. మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులపై ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా కళాశాలకు సంబంధించి రోడ్లు, నీటి సౌకర్యం, విద్యుత్ వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతగా ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న విద్యా కానుక కిట్లను సిద్ధం చేయాలి

### నాడు నేడు అభివృద్ధి పనుల లక్ష్యాన్ని అధిగమించాలి - విద్యాశాఖ అధికారుల సమీక్షలో కలెక్టర్ విజయ్ రామరాజు




కడప ఎడ్యుకేషన్, మే 2 ప్రభాతవార్త :

ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి "జగనన్న విద్యా కానుక" కిట్లను అన్ని పాఠశాలల్లో పంపిణీకి సిద్ధం చేయాలని.. మనబడి "నాడు-నేడు" పనులను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ విసి హాలులో మన బడి "నాడు నేడు" ఫేస్-2 పనుల పురోగతిపై.. జేసీ జి. గణేష్ కుమార్‌తో కలిసి విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ నెలలో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు "జగనన్న విద్యా కానుక" కిట్లను అన్ని రకాల కంపోనెంట్లతో కలిపి సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎం.ఈ.ఓ.లు., ఏపీఓలు వారి పరిధిలోని అన్ని పాఠశాలలకు విద్యా కానుక కిట్లలో ఏ ఒక్కటీ కొరత లేకుండా సిద్ధం చేయాలన్నారు. రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి 10 కాంపోనెంట్స్ ను ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తి చేసిన తర్వాతే.. అదనపు తరగతుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. నాడు-నేడు పనులను.. సంబందిత ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. మొదటి దశ "నాడు-నేడు" అభివృద్ధి పనుల ప్రభావంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని.. అదే స్ఫూర్తితో రెండవ దశ నాడు-నేడు పనులను కూడా సకాలంలో పూర్తి చేసి.. రానున్న విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలలను అన్ని రకాల వసతులతో సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. పాఠశాలల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నిర్ణయించిన 10 అంశాలకు సంబంధించి ఎక్కడ రాజీ లేకుండా.. నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలన్నారు. నిర్వహణలో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంబందిత అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాఘవ రెడ్డి, సమగ్ర శిక్ష ప్రోగ్రాం అధికారి డా. ఏ. ప్రభాకర్ రెడ్డి, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ ఎస్.ఈ. శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ కరుణాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారుల మాయాజాలం...

# వినియోగదారుల జేబుకు చిల్లు



రాయచోటి, మే 2 ప్రభాతవార్త :

దుకాణాల్లో విక్రయించే ప్రతి వస్తువుపై కూడా ఎం ఆర్ పి, ప్యాకింగ్ తేదీ, అడ్రస్, బరువు, తదితర పూర్తి వివరాలు ఉండాలి. కానీ కొన్ని వస్తువులపై అలాంటి వివరాలు ఉండడం లేదు. అలాగే ఎలక్ట్రానిక్ కాటాలను ఏడాదికోసారి సర్టిఫైడ్ అధికారులు వచ్చి తనిఖీ చేయాల్సి ఉంది. అనంతరం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్లు సర్టిఫై చేస్తారు అలాగే అడ్డకాటాలకు వాటికి వినియోగించే కిలో నుంచి 50 గ్రాముల ఇనుపకుండ్లకు ప్రతి రెండేళ్లకోసారి ముద్రలు ఎంచుకోవాల్సి ఉంది. కానీ ఆ దిశగా చాలా చోట్ల జరిగిన దాఖలాలు లేవు దీంతో వినియోగదారులు తూకాలలో దగాకు గురవుతూనే ఉన్నారు. ఒక వినియోగదారుడు మార్కెట్ కు వచ్చి కిలో టమోటాలు కొనుగోలు చేయగా అయితే అవి కిలో ఉండవని ఆయనకు అనుమానం వచ్చి తనకు తెలిసిన దుకాణంలో కాటా వేయించగా టమాటాలు 850 గ్రాములు మాత్రమే ఉండడంతో అవాక్కయ్యాడు. అలాగే ఇంకొక వినియోగదారుడు పండ్ల దుకాణానికి వెళ్లి కేజీ ఆపిల్ కొనగా ఈయన కూడా అనుమానంతో వాటిని పక్కనే ఉన్న మరో దుకాణంలో కాటా వేయించగా 750 గ్రాములు ఉన్నాయి అలాగే బియ్యం బస్తాల కొనుగోలు విషయంలో కూడా వినియోగదారులను కొందరు వ్యాపారులు మోసం చేస్తున్నారు. 25 కిలోల బియ్యం ఉండాల్సిన బస్తాలో కొన్ని దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా 22 లేదా 23 కిలోలుగా ప్యాక్ చేసి వాటిని 25 కిలోలుగా చూపుతూ ఘరానా మోసానికి పాల్పడుతున్నారు. ఫలితంగా వినియోగదారులు ఒక బస్తా పై 120 రూపాయలు వరకు నష్టపోతున్నారు పెట్రోల్ బంకుల్లో ఘరానా మోసం, సున్నా చూడండి అంటారు ఆ తర్వాత వచ్చేది ఒకటి కాదు 6 లేదంటే 8 అక్కడే అసలు తేడా ముందుగానే డీజిల్ మిషన్లలో సర్దుబాటు చేస్తారు అంతే ముందు సున్నానే కనబడుతుంది. ఆ తర్వాత వచ్చే అంకె మాత్రం వేగంగా వెళ్ళిపోతుంది. ఈ విధంగా అన్నమయ్య జిల్లాలోని కొన్ని పెట్రోల్ బంకులు మోసానికి పాల్పడుతున్నాయి ఉదాహరణకు నూరు రూపాయలు పెట్రోల్ వాహనంలో భర్తీ చేయాలంటే సున్నా తర్వాత ఎనిమిది నుంచి అంకెల ప్రారంభమవుతాయి. చివరిగా 85 నుంచి 100 వరకు సంఖ్యలు స్పష్టంగా కనిపిస్తాయి ఒక్కో బంకుల్లో ఒక్కో అంకె కనిపిస్తుంది. దీనివల్ల లీటర్ పెట్రోల్ పోయిస్తే అంతకంటే తక్కువగానే వాహనంలో భర్తీ అవుతుంది. తూనికల కొలతలు అధికారులు తనిఖీలు చేసినప్పుడు ఇటువంటి మోసాలు బయటపడుతుంటాయి డీజిల్ మిషన్లలో అంకెలు స్పష్టంగా కనిపిస్తున్న ఆ మేరకు డీజిల్ మాత్రం రాదు. వినియోగదారులు మోసపోతున్నాడు వీటపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తూతూ మంత్రంగా చేస్తున్నారని వినియోగదారుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా తూనికల కొలతల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వినియోగదారులకు సక్రమంగా సేవలు అందే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆర్టీసి బస్టాండ్‌లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం

### బస్టాండ్‌లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత మార్గం

### ఆర్టీసి బస్టాండ్ సుందరీకరణకు కృషి చేస్తాం

### - ఆర్టీసి చైర్మెన్ మల్లిఖార్జున రెడ్డి


మాట్లాడుతున్న ఆర్టీసి చైర్మెన్ మల్లిఖార్జున రెడ్డి.

బద్వేలు అర్బన్, మే 02 ప్రభాతవార్త :

బద్వేలు, పోరుమామిళ్ళ ఆర్టీసి బస్టాండ్‌లను మంగళవారం ఆర్టీసి చైర్మెన్ మల్లిఖార్జున రెడ్డి ఈడి గోపినాధ్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ సమక్షంలో సందర్శించారు. అనంతరం ఆర్టీసి చైర్మెన్ మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ బద్వేలు ఆర్టీసి బస్టాండ్ పై భాగం నుండి మురికి నీరు స్తంభించి గ్యారేజీలో నిల్వ ఉండడం వలన సామాగ్రి దెబ్బతినే అవకాశం ఉందని, అలాగే మహబూబ్ నగర్ వీధి నుండి ఆర్టీసి బస్టాండ్ వైపు వచ్చే డ్రైనేజీ కాలువ పూర్తిగా స్తంభించడం వలన అక్కడి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నారని, డ్రైనేజీ కాలువలను సిద్దవటం ప్రధాన రహదారిలోకి నూతన కాలువలను ఏర్పాటు చేస్తామని, అలాగే ఆర్టీసి బస్టాండ్ ప్లాట్ ఫారంల వద్ద మరమ్మత్తులకు గురై వర్షాలు పడినపుడు బస్టాండ్‌లో నీరు పడడం వలన ప్రయాణికులకు తీవ్ర ఆటంకం కలిగేదని, అలాగే ఆర్టీసి బస్టాండ్‌లో ఫ్లోరింగ్ ఏర్పాటు చేయడంతో బస్టాండ్ ప్రాంగణం అంతా సుందరీకరణ చేసి బద్వేలు బస్టాండ్ ఆధునీకరణకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్‌లో పలు మరమ్మత్తులను వారు సందర్శించారు. త్వరితగతిన ఆర్టీసి బస్టాండ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తిచేసి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలందించే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే పోరుమామిళ్ళ బస్టాండ్‌లో లీకేజీ మరియు ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ కూడా ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, ఆర్టీసి ఆర్ఎం పి.గోపాల్ రెడ్డి, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, కన్వీనర్ యద్దారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి, సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ రమణారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, రాచపూడి సాయికృష్ణ, సింగసాని శివయ్య, గానుగపెంట శ్రీనివాసులు, దుద్దుకూరు సత్యనారాయణ, చాపాటి సాయి, పుత్తా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


ఆర్టీసి బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఛైర్మెన్ మల్లిఖార్జున రెడ్డి.

## అక్రమ రవాణా రేషన్ బియ్యం పట్టివేత


పట్టుబడ్డ రేషన్ వాహనంతో అధికారులు

చిట్వేలి, మే 2 ప్రభాతవార్త

చిట్వేలి పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా సేకరించి రవాణా చేస్తున్న 3590 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని స్థానిక రెవెన్యూవారికి అప్పగించినట్లు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రెడ్డప్ప పేర్కొన్నారు. మంగళవారం తమకు ముందుగా అందించిన సమాచారం మేరకు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎపి 39టివై 5631 నంబరు గల వాహనాన్ని సుమారు 36 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేషంరాజు, విజిలెన్స్ సిబ్బంది నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా రాజుకుంటక్రాస్ వద్ద పోలీసు చెక్‌పోస్టు, అనుంపల్లె వద్ద ఫారెస్ట్ చెక్‌పోస్టు ఇరు చెక్‌పోస్టుల సిబ్బంది పహారా ఉన్నప్పటికి ప్రతినిత్యం రేషన్ సరిహద్దు దాటడం ఇక్కడ సజావుగా జరుగుతూ ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దీనికి కారణం పహారా సిబ్బంది చేతివాటమా? లేక పట్టుబడ్డ వాహనాలపై నామమాత్రపు చర్యలా? అన్నది ప్రశ్నార్థకం.

## ఖనిజ నిక్షేపాలతో అంతుచిక్కని కోనం

### - ముగ్గు రాయి పక్కదారి మళ్లింపుపై కొనసాగుతున్న విచారణ

### - రోడ్డున పడ్డ మిల్లర్లు - సంస్థకు రూ.20కోట్లపైనే నష్టం

### - పక్కదారి మళ్లించిన ముగ్గురాయిని రికవరీ చేయండంటున్న ప్రభుత్వం

### - విచారణలో తేలనున్న విలువైన నిజాలు


ఏ గ్రేడ్ ఖనిజం

ఓబులవారిపల్లె, మే 2, ప్రభాతవార్త:

ప్రపంచ పటంలో ఖనిజాల పరంగా ఖ్యాతిని తెచ్చిన ఏపీఎండీసీ మంగంపేట అంతుచిక్కని అవినీతి చట్రంలో అపఖ్యాతి మూటగట్టుకుంది. రోజు ఏదో ఒక అవినీతి కోణం చోటు చేసుకుంటోంది. తరచూ అవినీతి, అక్రమాల లుకలుకలు బయటకు వస్తూనే ఉన్నాయి. సంస్థలోని కొందరు అధికారులు, సిబ్బంది అక్రమార్కులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. చిరుద్యోగులను బలి చేశారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడన్న చందంగా ఈ అక్రమ పర్వం యథేచ్ఛగా సాగుతోంది. పర్యవేక్షణ లోపం, పరిరక్షణ కొరవడిన నిఘా ఫలితం అవినీతి అక్రమార్కులకు రాచబాట వేసినట్లయింది. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన ముగ్గురాయి మురికి కూపంలో కూరుకుపోయింది. తాత్కాలిక ఉద్యోగులపై వేటు వేసిన సంస్థ అధికారులు ఇందుకు కారణమైన పెద్ద తలల జోలికి వెళ్లకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. రాష్ట్ర స్థాయి అధికారి కేంద్రంగా ఈ వ్యవహారం నడుస్తున్నా చూసి చూడనట్లు ఉన్నారన్న ఆరోపణలు సైతం బహిరంగంగానే ఉన్నాయి. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు అన్ని విభాగాల్లో ఎవరో ఒకరు అవినీతి మరక అంటించుకొని ఉన్నారు. తాజాగా జరిగిన తూకాల్లో మోసంపై సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సాధారణంగా గనిలో నుంచి ఖనిజాన్ని నిల్వ చేసే చోటికి తరలి స్తారు. అక్కడ గ్రేడింగ్ చేసి డిమాండ్ మేరకు మిల్లర్లకు షరతుల ప్రకారం అన్ని పేపర్లు అనుమతితోనే డోర్ డెలివరి చేస్తారు. దశాబ్దాలుగా ఈ విధానం ఎటువంటి సమస్య రాకుండా సజావుగా సాగుతోంది. కొందరు అవినీతి పరులు కీలక పోస్టుల్లో అతుక్కుపోవడంతో సంస్థ ఖజానాకు ఖన్నం వేయడానికి ప్రణాళిక రచించారు. అందుకు అవసరమైన కింది స్థాయి సిబ్బంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను కొన్ని బాధ్యతమైన విధులలో ఉంచారు. అయితే వీరి వెనక పెద్ద బాబులు, పెద్ద తలల అధికారులు ఉన్నట్లు విమర్శలున్నాయి. ఏది ఏమైనా మంగంపేట విలువ ఖనిజం మూట అని చెప్పడానికి నిదర్శనం. అక్కడ జరిగే మైనింగ్ బెరైటీస్ ప్రపంచ దేశాలకు సరఫరా అవుతోంది. దీని కోసం పెద్ద పెద్ద కంపెనీలు పోటీ పడుతుంటాయి. ఈ ముగ్గురాయిని వెలికి తీయడానికి గ్రేడింగ్ చేయడానికి ఎంతో సమయం పట్టడంతో పాటు ఎన్నో ఇబ్బందులకు (మిగతా IIవ పేజీలో)

## రాజంపేటలో బాలుడిపై శునకం దాడి

### గత నెల సంఘటన మరువకముందే మరలా..


కుక్కలదాడిలో గాయపడిన రియాన్, ఉస్మాన్‌నగర్‌లో కుక్కల భయంతో బయటకు రాని జనం

రాజంపేట అర్బన్, మే 2 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో కుక్కల భయం నుంచి జనాలు బెంబేలెత్తుతున్నారు. కుక్కల దాడులతో భయభ్రాంతులకు గురవుతున్నారు. గతనెలలో నలందా హైస్కూల్ దగ్గర ఇంటికి వెళుతున్న విద్యార్థిపై కుక్క దాడి చేసి పరిస్థితి విషమంగా మారిన సంఘటన మరువక ముందే తాజాగా ఇంటిబయట ఉంటున్న ఓ బాలుడిని కుక్క దాడి చేసింది. ముఖంపై గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు కుటుంబ సభ్యులు బాలుడి అరుపులతో రక్షించుకోవడంతో ప్రమాదం తప్పింది. లేదంటే గతనెలలోగా మరో సంఘటనను చూడాల్సి వచ్చేది. రాజంపేట పట్టణం ఎర్రబల్లెలో మంగళవారం షేక్ రియాన్ ఇంటిబయట ఉండగా ఓ కుక్క వచ్చి అకస్మాత్తుగా దాడి చేసింది. వెంటనే బాలుడి తండ్రి మజీజ్ హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి కుమారున్ని తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స చేశారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రియాన్ తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. నెల రోజుల క్రితం కుక్కలను వెంటాడి పట్టుకొన్నా తిరుపతి నుంచి ఓ సంస్థ సిబ్బందిని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డిలు పిలిపించి పట్టించారు. చాలా కుక్కలు తిరిగి వచ్చేశాయి. ఈ నేపథ్యం లో మరలా కుక్కలదాడులు తీవ్రమయ్యాయి. మున్సిపల్ పా లకవర్గం మరలా మిగిలిన కుక్కలను కూడా పట్టించి దాడుల ను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఉస్మాన్‌నగర్, ఎర్ర బల్లె, అహ్మద్‌నగర్, నలందా ప్రాంతాల్లో నేటికి కుక్కల భయంతో ప్రజలు హడలిపోతున్నారు. మున్సిపల్ పాలకవర్గం స్పందించి కుక్కల ఏరివేతను చేపట్టాలని ముక్తకంఠంతో ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహా ప్రసాద వినియోగంతో ముగిసిన ఆరాధన మహోత్సవాలు



బ్రహ్మంగారి మఠం, మే 02 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండువ వాతావరణంలో మంగళవారం మహా ప్రసాద వినియోగంతో ముగిశాయని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఉదయం నుండే స్వామివారికి సుప్రభాతం, నామ సంకీర్తనలు, అభిషేకం, సహస్ర నామార్చన తదితర కార్యక్రమాలతో పాటు, శ్రీ గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఉత్సవ విగ్రహాలతో పుర వీధుల గుండా భక్తులకు దర్శన మిస్తూ ఊరేగింపు నిర్వహించారు. మహా ప్రసాదానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మైదుకూరు డిఎస్పీ వంశీధర్ గౌడ్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ నరేంద్ర, ఎస్ఐ విద్యా సాగర్ ఆధ్వర్యంలో భగవంతుని సేవలో భక్తులు, భక్తుల సేవలో పోలీసులు అనే విధంగా సేవలందించారు. అలాగే రెవిన్యూ అధికారులు, మండల అభివృద్ధి, పంచాయతీ అధికారులు, ఆరోగ్య కేంద్రం వారు, పోరుమామిళ్ళ అగ్నిమాపక కేంద్రం అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొని స్వామివారి ఆరాధన గురుపూజ మహోత్సవాలు వైభవంగా జరిగాయని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు.

# కాలువలపై నాడు అర్జీలు ఇచ్చారు - నేడు నిర్మాణాలు చేపట్టారు

### గుంతలు తీశారు - నిర్మాణాలు మరిచారు - కాలువలపై నిర్మాణాలు జరగరాదు అన్న నాయకులు నేడు కాలువలపై నిర్మాణాలు చేపడుతున్నారు

### పక్క నిర్మాణాలపై తప్పిన పెనుప్రమాదం - ప్రధాన రహదారిలో పనులు పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రజలు విమర్శలు


తీసిన గుంతల్లో చేరిన వరదనీరు

నందలూరు, మే 2 ప్రభాతవార్త

నందలూరు మండల బస్టాండు కూడలి నందు ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించాలని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి, మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డిలు బస్టాండు కూడలి స్థలాన్ని పరిశీలించి పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ డిఇ రవికుమార్, ఎఇ నవీన్‌కుమార్‌తో సమావేశమై పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని నిర్ణయించారు. కాంట్రాక్టర్‌గా గుణయాదవ్ అనేవ్యక్తికి అప్పగించడం జరిగింది. 3 రోజుల ముందు మరుగుదొడ్ల కోసం తీసిన గుంతలను అలాగే ఉంచడంతో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఆ గుంత నుండి పక్కనే ఉన్న బస్టాండు, రమేష్ దుకాణంను అడుగుమటంలో ఉండే మట్టి పూర్తిగా తొలగిపోవడం, అది ప్రహరీగోడలు ఎక్కడ కూలిపోతాయని ప్రయాణికులు ఇటు దుకాణ యజమాని భయాందోళనకు గురికావడం జరిగింది. అలాగే ఈ మధ్యకాలంలోనే ఏర్పాటు కోసం కరెంట్ పోల్ ఒకటి అడ్డంగా ఉందని తీసి బస్టాండ్ సమీపంలో వేయడం జరిగింది. దానికింద ఉన్న మట్టిపెల్లలు కూడా నీటిలో కరిగి కరెంట్ పోల్ పడిపోయే స్థాయికి రావడం జరిగింది. నిన్న సోమవారం కావడంతో మండల బస్టాండ్ కూడలిలో ఆఫీసులకు వెళ్లేవారు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు పోలు ఎక్కడ ఒరిగి విరగపడుతుందోనని భయాందోళనకు గురికావడం, అలాగే బస్టాండులో నిలబడాలంటే కింద ఉన్న పూర్తి స్థాయిలో మట్టి మొత్తం పోవడంతో బస్టాండు కూడా ఒరిగిపోయే అవకాశం ఉందని ఆందోళన చెందడం జరిగింది. ప్రధాన రహదారిని ఆనుకుని నిర్మాణాలు చేపట్టే సమయంలో వాటిని హుటాహుటిన పనులు చేయించాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌పైనే ఉందని స్థానిక ప్రజలు, ప్రయాణికులు అంటున్నారు. వివిధంగా గుంతలు తీసి వదిలివేయడం వల్ల బస్టాండు సమీపంలో చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రయాణికులు కూడా అంటున్నారు. పనులు సకాలంలో సయమానికి చేసే కాంట్రాక్టర్లకు పని అప్పజెప్పితే చేయాల్సిన పనులను సమక్రంగా చేసే అవకాశం ఉందని ఎవరికి నచ్చితే వారికి కాంట్రాక్టు అప్పజెప్పడం అనేది చేస్తే ఇలాగే ప్రజలు ఇబ్బందులుపాలయ్యే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. 4 రోడ్ల సమీపంలో బాత్‌రూంలు నిర్మించడమనేది మంచి పనేనని, కాని దానిని నిర్మించే పద్ధతి సరికాఆలేదని కొంతమంది వాదిస్తున్నారు. అలాగే భారతీయస్టేట్‌బ్యాంకు ఎదురుగా ఉన్న పంచాయతి స్థలం 3 సెంట్లలో బాత్‌రూములు, మరుగుదొడ్ల విశాలంగా ఏర్పాటు చేయవచ్చునని కొంతమంది అంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ మరుగుదొడ్ల నిర్మాణం ఎంత త్వరగా పూర్తిచేస్తే రపజలకు బాగుంటుందని కొంతమంది అంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఒకానొక సమయంలో కాలువలపై భారీ నిర్మాణాలు జరుపుతున్నారని సబ్‌కలెక్టర్‌కు, కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చిన నాయకులు నేడు వారే కాలువలపైన నిర్మాణాలకు అనుమతులు ఇస్తుండడం ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ప్రజలు చేస్తే తప్పులు, నాయకులు చేస్తే ఒప్పులా అని కొంతమంది ముక్కున వేలేసుకుంటున్నారు. బస్టాండు కూడలిలో చిన్న వర్షం పడితే చాలు మోకాటి లోతు నీళ్లతో నిల్వ ఉంటున్న ప్రదేశంలో కాలువల నిర్మాణానికి మొగ్గు చూపని మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు నేడు ఈ విధమైన నిర్మాణాలకు ముందుకు రావడం అందులోని ఆంతర్యమేమిటని ఆలోచనలో పడ్డారు. బస్టాండు సెంటర్‌లో కొన్ని సంవత్సరాలుగా చిన్నపాటి వర్షానికి భారీగా నిలిచేది ప్రయాణికులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నవాటిపై స్పందించలేదు. కాలువలు మాయమయ్యాయని ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులు ఎన్నో ఫిర్యాదులు చేశారు. అవి నేడు వారికే కనపడడంలేదా? అని కొంతమంది విమర్శిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి అధికారం ఉంటేనే అన్నింటికి సమాధానం దొరుకుతుంది అన్న రీతిలో మండల రాజకీయాలు జరుగుతున్నాయి.

# మదనపల్లె బిటి కళాశాలకు మహార్ధశ

### యూనివర్శిటికి సిఎం గ్రీన్ సిగ్నల్ - నెరవేరిన ఎమ్మెల్యే, ఎంపిల కోరిక


సిఎంను కలిసిన ఎంపి, ఎమ్మెల్యేలు

మదనపల్లె, మే 2 ప్రభాతవార్త :

రాష్ట్రంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందిన బిటి కళాశాలకు మహార్ధశ కలిగింది. ఈ కళాశాలను డాక్టర్ అనిబిసెంట్ విశ్వవిద్యాలయంగా చేసేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. మంగళవారం రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు ముఖ్యమంత్రిని కలిసి బిటి కళాశాలను యూనివర్శిటిగా చేయాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదిస్తూ యూనివర్శిటిగా చేసేందుకు ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులను ఆదేశించిన వెంటనే రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ హేమచంద్రారెడ్డి యూనివర్శిటిగా మార్చుతూ జిఓ జారీ చేశారు. రాష్ట్రంతో పాటు రాయలసీమలో ఎంతో పేరు పొందిన బిటి కళాశాలను యూనివర్శిటిగా చేయడం పట్ల స్థానిక ప్రజలతో పాటు పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల చిరకాల కోరిక నెరవేరిందని పలువురు చెబుతున్నారు. ప్రజల దశాబ్ద కల కూడా నెరవేరింది. ఇప్పటికే బిటి కళాశాలను ప్రభుత్వ కళాశాలగా చేసిన విషయం అందరికి తెలిసిందే. ఎంపి, ఎమ్మెల్యేల కృషితో బిటి కళాశాలకు పూర్వవైభవం తీసుకొచ్చారు. ఇక యూనివర్శిటిని చేయడం పట్ల కళాశాలకు గత పూర్వవైభవం రావడంతో పాటు పేద విద్యార్థులు విద్యాభ్యాసం చేసేందుకు ఎంతో సౌకర్యంగా ఉంటుందంటూ పలువురు వారిని అభినందిస్తున్నారు. యూనివర్శిటికి కావాల్సిన అన్ని అర్హతలు బిటి కళాశాలకు ఉన్నాయంటూ పలువురు చెబుతున్నారు. గతంలో రాయలసిమ ప్రాంతాల ప్రజలు విద్యాభ్యాసం చేయాలంటే హైదరాబాద్, గుంటూరు, విశాఖపట్టణంకు వెళ్ళేవారు. ఇలాంటి తరుణంలో 1915లో ఐరోప దేశస్తురాలు అనిబిసెంట్ మదనపల్లెలో బిటి కళాశాలను స్థాపించారు. ఈ కళాశాలలో మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, మాజీ గవర్నర్ పెండెపల్లి వెంటకసుబ్బయ్యలతో పాటు అనేక మంది చదివారు. యూనివర్శిటిగా చేసేందుకు సిఎం తీసుకొన్న నిర్ణయంతో ఎమ్మెల్యే, ఎంపిలకు పూర్వ విద్యార్థులతో పాటు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలిపారు.

## కార్యకర్తను పరామర్శించిన ఎంపి, ఎమ్మెల్యేలు



రామాపురం, మే 2ప్రభాతవార్త:

మండలంలోని నల్లగుట్టపల్లెకు చెందిన వైఎస్సార్ సిపి కార్యకర్త దువ్వూరు ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం నల్లగుట్టపల్లెలో ఆంజనేయులును తిరుపతి ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులును అడిగి తెలుసుకున్నారు. వారి వెంట విజిలెన్స్ కమిటీ సభ్యుడు శివ శంకర్, వైసిపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి, నాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బేపారి మహమ్మద్ ఖాన్



రాయచోటి, మే 2ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రాయచోటి డివి జన్ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్. మహబూబ్ బాషాను మంగళవారం ఆయ న కార్యాలయంలో అన్నమయ్య జిల్లా వైకాపా విభాగం మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, వైస్ ఛైర్మెన్ ఫయాజురెహ్మాన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలబుక్కెతో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, అన్నా సలీం, ఈశ్వర్ ప్రసాద్, వైకాపా నాయకులు పల్లా రమేష్, అజ్మతుల్లా, బేపారి జబివుల్లా ఖాన్, దివాకర్‌రాజు పాల్గొన్నారు.

## నల్ల గంగమ్మ తిరునాళ్లకు ఎంపీ గురుమూర్తికి ఆహ్వానం



సంబేపల్లె, మే 2, ప్రభాతవార్త:

5న జరగనున్న సంబేపల్లె శ్రీదేవర రాయి నల్లగంగమ్మ తల్లి తిరునాళ్లలో పాల్గొనాలని తిరుపతి ఎంపీ గురుమూర్తిని ఆలయ కమిటీ ఆహ్వానించింది. మంగళ వారం రాయచోటిలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ గురు మూర్తికి తిరునాళ్ల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మదనపల్లె పరిశీలకులు, హబీబుల్లా ఖాన్, సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్‌రెడ్డి, బీసీ సెల్ విజయభాస్కర్, ఫయా జ్ అహ్మద్, చెరువు కిందపల్లె, అమర్‌నాథరెడ్డి పాల్గొన్నారు.

## గడిలో 4న ఉచిత కత్నా కార్యక్రమం

కలికిరి, మే 2, ప్రభాతవార్త:



మండలంలోని గడి గ్రామంలోని ఉర్దూ పాఠ శాలలో ఈనెల 4వ తేదీ గురు వారం మహబూబ్ స్టోన్ క్రషర్ ప్రొప్రైటర్ ఎస్.షఫీవుల్లా ఆధ్వర్యంలో ఉచిత కత్నా (వడుగులు) కార్యక్రమం జరగనుంది. కార్యక్రమంలో ఉచిత కత్నా చేయించు కున్న చిన్నారులకు మందులు, గోధుమపిండి, నెయ్యి, బెల్లం, రాగిపిండి ఉచితంగా పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమాన్ని ముస్లిం మైనార్టీ సోదరులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. వివరాలకు 9492378754 నంబరును సంప్రదించాలని ప్రొప్రైటర్ షఫీవుల్లా కోరారు.

## రేపు బండలాగుడు పోటీలు

చాపాడు మే 2, ప్రభాతవార్త

మండలంలోని చియ్యపాడు గ్రామపంచాయతీ గుంత చీర పాడు గ్రామంలో శ్రీ రుక్మిణి వేణుగోపాల స్వామి సహిత శ్రీ గరుత్మంతా ఉత్సవ మూర్తి సంప్రోక్షణ చలప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవంలో భాగంగా బుధవారం ఓల్డ్ కేటగిరి వృషభరాజములకు బండలాగుడు పోటీలు నిర్వ హిస్తున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వృషభ రాజములకు మొదటి బహుమతి 50వేల రూపాయలు, రెండవ బహుమతి 40 వేల రూపాయలు, మూడవ బహుమతి 30 వేల రూపాయలతో పాటు మరి కొన్ని బహుమతులు ఇవ్వనున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. బుధవారం విగ్రహ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రామ స్తులు తెలిపారు.

## ఖనిజ నిక్షేపాలతో అంతుచిక్కని కోనం

(మొదటి పేజీ తరువాయి)

గురి కావాల్సిందే. అయినప్పటికీ సండే, మండే తేడా లేకుండా రాత్రిం బవళ్లు బెరైటీస్ ఉత్పత్తి పెంచడంతో గని ఖాళీ కాబోతున్న వార్తలు పత్రికల్లో ప్రచురించడం జరిగింది. అయినా ఖనిజం ఉత్పత్తి లక్షల టన్నుల్లో వెలికి తీయడంతో రాత్రి సమయాల్లో విధుల్లో ఉన్న వారు ఖనిజం పక్కదారి మళ్లించి ఉంటారన్న ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇక్కడ పని చేసే ఎస్పీఎఫ్ సిబ్బంది పర్యవేక్షణాధికారి లోపంతోనే ముగ్గురాయి ముఠాకు రాచమార్గం ఏర్పడినట్లయింది. అంతేకాకుండా కోట్లాది రూపాయలు వేతనాల రూపంలో సంవత్సరాల కొద్దీ ఉద్యోగులకు అందిస్తున్నా ఇలాంటి పాడు పని చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏపీఎండీసీపై నిర్లక్ష్యం వహించ డమే కాకుండా ఓ బాధ్యతా రాహిత్యపు అధికారి నిర్వహణ లోపాల వల్లే ముగ్గు రాయి పక్కదారి పట్టిందనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు పక్కదారి మళ్లించిన ముగ్గురాయిని రికవరీ చేయించి విజిలెన్స్ ఏసీబీ లాంటి అధికారుల ద్వారా విచారణ జరిపి తిరిగి ముగ్గురాయిని స్టాక్ పాయింట్ల లోకి రికవరీ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా కోట్లాఇ రూపాయల ఖనిజం కొల్లగొట్టడం ఏపీఎండీసీ సంస్థకు రూ.20 కోట్లకు పైగా ఖజానాకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇంకా విచారణలో 15 నుంచి 20 మంది ఉన్నట్లు ఇంకా 23 మంది ముగ్గురాయి తరలింపులో సహక రించిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. విచారణ కొనసాగుతుండడంతో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వెలుగు శాఖకు సంబంధించి అక్రమాలపై నిజాలు నిగ్గుతేల్చాలి

### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిమ్మనపల్లె పురుషోత్తం డిమాండు

పీలేరు, మే 2 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని వెలుగు శ్రీశక్తి శాఖకు సంబంధించి పలు మండలాల్లో గత ప్రభుత్వం మహిళా సంఘాల కేటా యించిన ఇసుకరీచ్‌లలో సంఘాలకు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కేటాయిస్తున్న నిధులు సంబంధిత శాఖ నుంచి మండల సమైక్యకు మండల సమైక్య నుంచి గ్రామ సమైక్యలకు నుంచి చిన్న సంఘాలకు చేర్చడంలో కూడా అనేకమంది ఉన్నతాధి కారులు వైఫల్యం చెందడం జరుగుతుందని ఇసుక రీచ్‌ల పేరుతో ప్రభుత్వానికి సంఘాలకు సంబంధం లేకుండా ఉన్నతాధి కారులే దారి వ్యక్తిగత అజెండాతో అవినీతి అక్రమా లకు పాల్పడి అనేక కోట్ల రూపా యలను నిధులను దారి మళ్లించడం జరిగిందని గతంలో దీనిపై అనేక మంది ఉద్యమాలు చేయడం జరిగిందని దానిపై జిల్లా శాఖ అధికారులు విచారణ కూడా నియమించడం జరి గిందని సమాజంలో వినికిడి అయితే నియమించిన విచారణ అధికారి విచారణలో తేల్చినటువంటి విషయాలను బహిర్గతం చేయక పోవడం శోచనీయం. గతంలో పని చేసిన గుర్రంకొండ ఏపీఎం గతంలో పనిచేసిన ఏరియా కోఆర్డినేటర్ ప్రస్తుత డీఎంజీపై పలు ఫిర్యాదులు రావడం జరిగింది. వారిపై ఇచ్చినటువంటి ఆరోపణలు నిజమో కాదో విచారణలో తేల్చారో లేదో కూడా తెలియదు ఆరోపణ లు ఎదుర్కొంటున్న వారిపిఐ ఎటువంటి చర్యలు ఇప్పటి వరకు తీసుకున్న దాఖ లాలు లేవు అయితే కింది స్థాయి ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్టు అనేకమంది చర్చించుకుంటున్నారు. పలు గ్రామీణ ప్రాంతా ల్లో అనేకమంది మహిళా సంఘా లు సభ్యురాలు పాల ఉత్ప త్తులను జీవనా ధారంగా భావించి జీవించుచున్న సందర్భంగా ఇదే అదునుగా భావించి వెలుగుకు సంబంధించినటువంటి పాల శీతలీకరణ కేంద్రాల యందు చేయాల్సినటువంటి ఖర్చులకు మించి ఎటువంటి బిల్లులు లేకుండా అధిక మొత్తంలో డబ్బులు అవకతవకలు నిర్మూలించాల్సిన చర్యలు లేకపోవడం చాలా ఆరోపణలకు సాధ్యం పోసేటువంటి విధంగా సంబం ధిత శాఖ అధికారుల వైఖరి కూడా వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం కూడా వాల్మీకి పురం మండలం సంబంధించిన పాలశీతలీ కరణ కేంద్రాల యందు అవకతవక లకు పాల్పడ్డారని దానిమీద ఓ అధికారి ద్వారా విచారణ చేపట్టడం జరుగుతుం దని వినిపిస్తోంది. ఇదే కనుక నిజ మైతే ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పేద బడుగు బలహీన వర్గాల మహిళీ సంఘాలను ఆదుకోవాలని తిమింగలాల లాగా కోట్ల రూపాయలను మింగేసి అమాయకుల జీవితాలతో చెలగాటమాడు తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుని మహిళా సంఘాలకు న్యాయం చేయాలని భార తీయ జనతా యువమోర్చా డిమాండు చేశారు.

## రైతు భరోసా నమోదుకు నేడే చివరి అవకాశం

గోపవరం,మే 2 ప్రభాతవార్త;



రైతు భరోసా నమోదుకు నేడే చివరి అవకాశం అని మండల వ్యవసాయాధి కారి అరవింద నాయక్ తెలిపారు. మంగ్లవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రభు త్వ పథకాలను ప్రతి రైతూ సద్వినియోగిం చు కోవాలన్నారు. ఇప్పటికే మండలంలో అదిక శాతం రైతులు రైతు భరోసా కార్యక్రమాన్ని వినియోగించుకొన్నారు. మిగిలిన వారు కూడా మే 3 సాయింత్రానికి నమోదు చేసు కోవా లన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గోపవరం,మే 2 ప్రభాతవార్త;



చిన్నారుల ఆరోగ్యం పట్లా తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చిన్న పిల్లల వైద్యులు వాసుదేవ్‌రెడ్డి తెలిపారు. మంగ్లవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రధానంగా చిన్నారు లకు పోషకాహారం అందేలా తగిన ఏర్పాట్లు చేసు కోవాలన్నారు. వారికి ఏర్పడే తేలిక పాటి వ్యాదులను నిర్లక్ష్యం చేయరా దన్నారు. క్రమం తప్పకుండా వ్యాది నిరోదక టీకాలను వేయిచాలన్నారు. వారికి వైద్య పరీక్షలను కూడా చేయించాలన్నారు. సీజనల్ వ్యాదుల పట్లా అప్రమంత్తంగా ఉండాలన్నారు. చిన్నారులకు అవసర మైన అదిక శాతం వైద్య సౌకర్యం తమ దగ్గర ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.

## పైన పటారం లోన లొటారం...స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్

కేవి.పల్లె, మే 2 ప్రభాతవార్తః

మండల హెడ్‌క్వార్టర్‌లో ఉన్న స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ భవనం పైన పటారం లోన లొటారం అనే చందంగా ఉందని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో ఉన్న చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలలో మెరుగైన నైపుణ్యం సాధించేందుకు శిక్షణకు ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు కేవలం కాంట్రాక్టర్ డబ్బులు సంపాదించుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. కేవి.పల్లె మండల హెడ్‌క్వార్టర్‌లో ఉన్న ఈభవనం బయటకు మాత్రం బోర్డుల రూపంలో పూర్తైందని ఉన్న లోపల మాత్రం ఎటువంటి సౌకర్యా లు గాని కనీసం మోల్డింగ్ కూడా లేని పరిస్థితుల్లో ఉందని ఈభవనం పూర్తి స్థాయిలో బిల్లులు మంజూరైయ్యాయని తెలుస్తుంది. భవనం పూర్తి చేయ లేద న్నారు. మండలంలో విశాలంలో చాలా పెద్దదైనను నిరుద్యోగ యువకులు ఉద్యో గాలు రాక అనేక సమస్యలతో సతమతమవుతున్నారు.ప్రభుత్వం గ్రామీణ ప్రాం తాల్లో ఉన్న చదువుకున్న యువకులను ప్రోత్సహించాలని పెట్టినటువంటి ఇలాం టి పథకాలలో కూడా అధికారులు కాంట్రాక్టులు కుమ్మక్కై నిరుద్యోగులను పొగొడు తున్నారు. దీనిపిఐ చదువుకొని ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న యువకులంతా గట్టిగా పోరాడాలని టీఎల్ వెంకటేష్ పిలుపునిచ్చారు.

## అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

### టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



ప్రొద్దుటూరు మే 2, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగేళ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు మంగళవారం స్థానిక మైదు కూరు రోడ్డు కొత్త బస్టాండ్ సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్ లలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, 9వ వార్డు కరీముల్లా, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, మేరువ మూర్తి , పెన్నా నగర్ మజీద్, గోపవరం గౌస్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, శివ, పగిడాల కన్నయ్య, మహేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటికో ఉద్యోగం ముద్దు..మూడో ఉద్యోగం వద్దు

ఓబులవారిపల్లె, మే 2, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగం పేట ఏపీఎండీసీ సంస్థలో పని చేస్తున్న కొంత మందికి సంస్థలో స్వతహాగా 1, 2 ఉద్యోగాలు ఉండేవి. ఆ తరువాత అని వార్య కారణాల వల్ల ఉద్యోగం చేస్తూ మృతి చెందిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగం ఉన్న ఇళ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు 1+1 ఉద్యోగం 2008-10లో ప్రభుత్వం ఏపీఎండీసీ సంస్థ పంపిణీ చేసింది. అప్పట్లోనే సంస్థ 2వ ఉద్యోగానికి అంగీకరించకుండా ఇది చట్ట విరుద్ధమని తేల్చి చెప్పింది. అయినా ఈ ఫైళ్ల వెనక్కి పంపించినా కొంత మంది ఎండీ ముఖేష్‌కుమార్ మీనా మంచి మనసుతో మానవత్వంతో ఒకే కుటుంబంలో 1+1 ఉద్యోగం ఇచ్చారు. మొదట కార్పొరేషన్ వారు చెప్పిన ఫైల్‌ను రద్దు చేసింది. తిరిగి ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి ఇటీవల 2019-20 సంవత్సరాల్లో 1+1+1 అంటే ఒకే ఇంట్లో ఇరువురికి ఉద్యోగాలున్నప్పటికీ తిరిగి ఆ కుటుంబంలో వారి కుమారుడు లేక వారి బంధువులకు మరో ఉద్యోగం ఇవ్వాలని ఒక యూనియన్ తరపున నాయకుడు సంస్థ అధికారులతో స ంప్రదింపులు జరిపి గ్రామంలో సంస్థకు ఇళ్లు, భూములు అర్పించి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఒక ఇంట్లో మూడు ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని నిర్వాసితులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాలని మంగంపేటలో ఉన్న నిర్వాసితులకు గనుల విస్తరణ కోసం సర్వం కోల్పోయిన వారికి సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మంగంపేట గ్రామస్థులు, అర్హులైన అరుంధతి, హరిజనవాడ ప్రజలు ఎండీ వెంకటరెడ్డిని కోరుతున్నారు.

## తీర్థయాత్రలకు స్పెషల్ ఆర్టీసి బస్సులు

మదనపల్లె, మే 2 ప్రభాతవార్త:

తీర్థయాత్రలకు వెళ్ళే ప్రయాణీకులకు స్పెషల్ ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి ఓ ప్రకటనలో తెలి పారు. తీర్థయాత్రలకు వెళ్ళే వారికి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మే 21న పుణ్యక్షేత్రాలకు వెళ్ళేవారికి బస్సు సౌకర్యం కల్పిం చినట్లు తెలిపారు. ప్రతి ప్రయాణీకునికి రూ.2వేలు టికెట్టు ధర ఉంటుందన్నారు. నందలూరు, ఒంటిమిట్ట, దేవునికడప, బ్రహ్మంగారిమఠం, శ్రీశైలం, నందవరం, మహానంది, యాగంటి, రవ్వల కొండ, అహోబిలంకు వెళ్ళేవారికి బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## లక్కిరెడ్డిపల్లె వద్దనే హైదరాబాదు నవాబు హత్య



లక్కిరెడ్డిపల్లె, మే 2 ప్రభాతవార్త

అనేక చారిత్రాత్మక సంఘటనలు నాటీ చరిత్రల అదారంగా వెలుగులోకి వస్తుంటాయి.ఆ క్రమంలోనే హైదరాబాదు నవాబు ముసఫర్‌జంగ్ లక్కిరెడ్డిపల్లె వద్ద హత్య గావింపబడినట్లు చారిత్రక ఆధారల ద్వారా తెలుస్తోంది.1751వ సంవత్సరం ఫిబ్రవరిలో లక్కిరెడ్డిపల్లె వద్ద హైదరాబాదు నవాబు హత్య గురికావడం అప్పట్లో సంచలనం రేపిన సంఘటన.అయన సమాది నేటికి అక్కడ ఉండట వీశేషం. అ సమాధినే మహమ్మదియ సోదరులు దర్గాగా భావించిపూజలు చేస్తుండడం అనావాయితిగా వస్తోంది.అంతేకాకుం ఉరుసు ఉత్సవాలు కూడా జరుగుతూ ఉంటాయి.

హత్య గావింపబడిన ముజఫర్ జంగ్‌ను కడప,కర్నూలు నవాబులు హత్య చేయించినట్లు చారిత్ర ఆదారాలు తెలుపుతున్నాయి,దక్షిణ ప్రాంతంపై ఆదిపత్యం చలాయించదారి ప్రయత్నించిన ముజఫర్‌జంగ్‌పై తిరుగుబాటు చేశాడు.వీరి మద్య జరిగిన పోరాటంలో నాజర్‌జంగ్‌కు ముజఫర్‌జంగ్ లొంగిపోయాడు.ఆతర్వాత 1750 సంవత్సరం డిసెంబర్‌లో పఠాను ప్రబువుల్లో ఒక్కరైన కర్నూలు ప్రాంతపు కందవోలు నవాబు హిమ్మత్‌ఖాన్,నాజర్‌జంగ్‌ను హత్య గావించినారు,ఇదే సమయంలో బ్రిటిష్ అధికారి పైదుచ్చేరికి తీసుకుళ్ళారు.అక్కడ నుండి ముజపర్‌జంగ్‌ను విడిపించడమే కాకుండ తనతో పాటు ఆయనను తన పరిపాలనా కేంద్రం నుండి ముజపర్‌జంగ్‌ను మైదరాబాదు చేరుకునెందుకు వీలుగా ఒక పదాతి దళాన్ని దూప్లే సాగనంపాడు.ఆర్కాట్ నవాబుగా పదవీబాద్యతలు చేపట్టిన ముజఫర్‌జంగ్ హైదరాబాదు మార్గంలో తస్తూండగాలక్కిరెడ్డిపల్లె వద్ద ముజఫర్‌జంగ్‌తో పాటు,వారి తల్లి గైబున్నీసా,పినతల్లి ఖైరున్నీసా బేగంలు కూడ హత్యగావింప బడ్డారని చారిత్రక ఆదారాల వలన తెలియుచున్నది.నేటికి కూడ ముజఫర్‌జంగ్ సమాది దగ్గర ముస్లింసోదరులు పూజలు,ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు.

# అన్నమయ్య కాలిబాటకు రాచబాట ఎన్నడో....

### - నాయకులు ఉన్నా నెరవేరని కల - జిల్లా వన్నె తెచ్చిన తొలి వాగ్గేయకారుడు

### - రాచబాట వేస్తే మామండూరు మహానగరం

### - నాయకులు సహకరిస్తే సాధ్యమే

కడప, మే 2 ప్రభాతవార్తః

శ్రీ తిరుమల వేంకటేశ్వరస్వామి భక్తుడు, తొలి వాగ్గేయకారుడు, ఆంధ్రప్రద కవితా మహ బిరుదాంకితుడై శ్రీవారిపై 32 వేల సంకీర్తనలు విరచించి స్వపరిచి స్వయంగా ప్రచారం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారు తమ జన్మనివాస స్థలమైన కడప జిల్లా, రాజంపేట మండలం తాళ్లపాక గ్రామం నుండి సుమారు 600ల సంవత్సరాల క్రిందట రాజంపేట కుక్కల దొడ్డి (మామండూరు) మీదుగా తిరుమలకు గల కొండమార్గం గుండా కాలి నడకన వెళ్లి తన జన్మను ధన్యం చేసుకున్నారు. కాలిబాట తిరుమలకు ఈశాన్యమున ఉన్నది. ఈ బాట వెంబడి నిరంతరం భక్తులు, యాత్రికులు, సందర్శకులు, పర్యాటకులు, సామాన్య ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో, ఓపిక, దీక్ష, పట్టుదలతో వ్యయ, ప్రయాసలతో బాట వెంబడి గల కొండలను, తీర్థములను, కోనలను, ప్రసిద్ధ పురాతన పుణ్యక్షేత్రాలను, ప్రకృతి రమణీయతను అశ్వాదిస్తూ, దర్శిస్తూ అలసటవీడి హరిదివ్యానామంతమును గానం చేయిచూ తిరుమలకు చేరి మొక్కులు చెల్లించి శ్రీహరిని దర్శించి తమ తీర్థయాత్రలను ముగించుకొని ముక్తిని పొందుతున్నారు. ప్రస్తుతం తిరుమలకు దక్షణ దిక్కు నుండి తిరుపతి నుండి ప్రారంభమగు రెండు కొండ రోడ్ల ద్వారా తిరుమలేశుని భక్తులు దర్శించుకొనుచున్నారు. అదే మాదిరిగా చాలా మంది భక్తులు తమ తిరుమల యాత్రలు చేయుచున్నారు. తిరుపతికి అలిపిరి నుండి మరియు శ్రీహరి మెట్ల నుండి మెట్ల మార్గంల గుండా సాం ప్రదాయయాత్రలు చేయుచున్నారు. కావున తిరుమలకు ప్రస్తుతం ఎక్కువ సంఖ్యలో భక్తులు రెండు కొండ రోడ్ల నుండి మరియు మెట్ల మార్గం గుండా యాత్రను చేయుచున్నారు. శ్రీ అన్నమాచార్యుల వారు తాళ్లపాక నుండి తిరుమలకు నడిచి వెళ్లిన మార్గం ఈశాన్య దిశను తిరుమలకు చేరును. శాస్త్రరీత్యా ఈశాన్య దిశ నుండి తిరుమలేశుని దర్శించినా అత్యంత పుణ్యంగా భావించి నేటికి సుమారు ప్రతి సంవత్సరం లక్షల మంది భక్తులు, యాత్రికులు శ్రీ వేంకటేశ్వరునిపై భారం ఉంచి గోవింద నామస్మరణలతో కఠినమైన అడవి దారిని లెక్క చేయక వ్యయ ప్రయాసాలతో ప్రయాణం సాగించి గోవిందున్ని దర్శించి పునీతులవుతున్నారు. ఈ కొండ దారి వెంబడి కనీస అవసరములైన తాగునీటి వసతి, విశ్రాంతి తీసుకొనుటకు అనువైన విశ్రాంతి భవనాలు కానీ, రాత్రి సమయాల్లో దారి వెంబడి నిర్భయంగా వెళ్లుటకు విద్యుదీకరణ కానీ లేకున్నను శ్రీవారిపై గల ప్రగాఢ విశ్వాసం అకుంటిత దీక్ష సంకల్పంతో, శారీరక, మాసినక శ్రమను కూడా లెక్క చేయక మృగముల బారీ నుండి కూడా తప్పించుకొనుచూ తిరుమల యాత్ర భక్తులు చేయుచున్నారు. తిరుమలకు ఇటీవల దినదినం పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ మార్గంను రోడ్డు మార్గంగా అభివృద్ధి పరచి కొన్ని లక్షల మంది భక్తులకు ప్రాణబితి, వ్యయ ప్రయాస తగ్గి శ్రీ వేంకటేశ్వర స్వామిని సులభంగా ప్రశాంతమైన భక్తి భావములతో దర్శించుకొనుటకు వీలు కలుగును. ఈ కాలి బాట మార్గం ఈశాన్య దిశ నుండి తిరుమలకు చేరుకుటకు ఆగమశాస్త్ర సమ్మతమైన మార్గం కాగలదు. ఈ అన్నమయ్య కాలిబాట మార్గంలో ముఖ్యమైన ప్రాంతాలు మామండూరు - బాలుపల్లె మధ్య స్వామి పాదాల నుంచి తిరుమల కాలిబాట ప్రారంభమవుతుంది. ప్రస్తుతం స్వామి పాదాలు అక్కడి కోనేరు, సత్రం కాలగర్భంలో కలిసిపోయాయి. ఆవాౖతాత గుట్టలు, శుక్రవారం బండ, పురాతన సత్రాలు, ఎర్రిగుంటలు, ఈత కాయల మండపం, చావడి, పారువేటమండపం, పాపవినాశనం ద్వారా గోగర్భతీర్థం, స్వామి పుష్క రిణి, శ్రీవారి ఆలయం తిరుమలకు చేరుతుంది. అలా గే ఈ మార్గంలో తుమ్మరకోన, పనసమానకోన, వాగే టికోన, కనివేటికోన లాంటి 20 కోనలు ఉన్నాయి.

**అన్నమయ్య కాలిబాటలో విశిష్టతలుః**



శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు శ్రీ వేంకటేశ్వరిని దర్శనార్తం స్వయంగా భక్తుల వెంబడి నడిచి వెళ్లి మార్గం. తిరుమల చేరుటకు ఈశాన్యం నుండి వెళ్లుటకు గల ఒకే ఒక్క మార్గం, ప్రస్తుతం ఉన్న రెండు ఘాట్‌రోడ్లు రెండు మెట్లదారులు శ్రీవారి వెనుక వైపుగా చేరును. కానీ ఈ అన్నమయ్య కాలిబాట సరాసరి శ్రీవారి పాద సన్నిధికి చేరును. ప్రస్తుతం గల రెండు కొండ రోడ్డు మార్గం, రెండు మెట్ల మార్గంలు ఎక్కువ వాలు కలిగి కొండచరియలు, ప్రమాదకర మలుపులు కలవు. అందువల్ల వర్షాకాలంలో కొండచరియలు విరిగి పడడం జరుగుతున్నది. కానీ అన్నమయ్య మార్గంలో అటువంటి కొండ వాలులు లేవు. అందువలన భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రయాణం సురక్షితంగా సాగుటకు వీలు కలుగును. ప్రస్తుతం ఉన్న మార్గంలో ప్రమాదకరమైన మలుపులు, ఎగుడుదిగుడులు కలవు. కానీ ఈ అన్నమయ్య మార్గంలో అటువంటి ఇబ్బందులు లేవు. శ్రీ అన్నమాచార్యులు నడిచివెళ్లిన మార్గం కావున శ్రీ అమ్మమాచార్యులు కీర్తనలు మనస్సున స్మరించుకుంటూ వారిని పూర్తిగా తీసుకొని హరినామ సంకీర్తనలతో యాత్ర చేయుటకు వీలు కలిగి ఆ వాగ్గేయ కారునికి చెప్పకనే ఘనమైన నివాళ్లు అర్పించుటకు వీలు కలుగును. ఈ మార్గం వెంబడి అనేకమైన తీర్థములు, కోనలు, వాగులు, ప్రాచీన పుణ్యప్రదేశములు, పర్యాటక, సందర్శించగల పుణ్యస్థలంలు కలవు. అందువలన వాటిని తమ యాత్రలో భాగంగా భక్తులు దర్శించుభాగ్యం కలుగును. ప్రస్తుతం గల ఘాట్ రోడ్లకు అత్యవసర మరమత్తులు, అవసరమైన అదనపు నిర్మాణాలు చేపట్టినప్పుడు రోడ్లను మూసి వేయవలసి వచ్చినప్పుడు మూడవ ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడును. ప్రపంచ ప్రసిద్ధ గాంచిన ఎర్రచందనం అక్రమ రవాణాను ఈ మార్గం ద్వారా అరికట్టవచ్చును. ఈ మార్గం నిర్మాణంతో ప్రస్తుతం గల రోడ్లపై రద్దీ తగ్గి ఆ రోడ్ల మన్నిక పెరిగి నిర్వహణ ఖర్చులు తగ్గును. అత్యవసర పరిస్థితుల్లోనూ, సామాన్య పరిస్థితుల్లోనూ ముఖ్యమైన సందర్శకులకు భద్రతా, ఆలస్యం జరగకుండా ఈ దారి వెంబడి పంపిన సురక్షితంగా స్వామి సన్నిధికి చేరుకుంటారు. ఈ మార్గం వలన అన్నమాచార్యుల వారి జన్మస్థలమైన తాళ్లపాక, తిరుమలేశుని తొలి గడప దేవునికడప కడప జిల్లాలోని దర్శనీయ క్షేత్రాలైన పుష్పగిరిపీఠం (దక్షణ కాశి), బ్రహ్మంగారిమఠం, (మామండూరు మహాన గరంగా విరజిల్లుతుందని ఆనాడే తెలియజేసిన కాలజ్ఞాని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం), పొలతల, వెయ్యినూతలకోన, మైలవరం డ్యామ్, గండివీరాంజనేయక్షేత్రం (పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన గండి క్షేత్రం), రెండవ అయోధ్యగా ప్రసిద్ధి గాంచిన ఒంటిమిట్ట కోదండరాముని దేవాలయం (త్రేతాయుగంలో జాంబవంతునిచే ప్రతిష్టించబడిన ఏకశిలానగరం), సౌమ్యనాథాలయం (భరత వంశీయుడు, జనమేజయుని కొడుకు ద్వారా నిర్మితమైనది) నందలూరులోని భౌదరామాలు, టంగుటూరులోని అన్నమయ్యను బంధించిన బంధిఖాన, బాహుదానది తీరాన వెలసిన అత్తిరాల (హత్యరాల), పరుశురామక్షేత్రం , మట్లిరాజులచే నిర్మించిన బడిన సిద్దవటం కోట, రాయచోటి వీరభద్రస్వామి ఆలయం, అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవాలయం, మైదుకూరు, కోడూరులో ప్రసిద్ధ గాంచిన గుండాల కోన, సింహపురిలోని పురాతన గుహలు, ప్రముఖ పర్యాటక క్షేత్రాలు కడప జిల్లాలో ఉన్నాయి. ఈ అన్నమయ్య కాలిబాట మార్గం గుండా అల్లసానిపెద్దనామాత్యులు, శ్రీకృష్ణదేవరాయులు, మహామంత్రి తిమ్మరుసు, ఛత్రపతి శివాజి, వీరబ్రహ్మంగారు తన శిష్యులతో తిరుమల యాత్ర చేసినట్లు ప్రతితి. అలాగే యోగివేమన పోతనా మాత్యులు, ఆంధ్రవాల్మీకి వావికోలను సుబ్బారావు మొదలగు మహాపురుషులు ఈ మార్గంన తిరుమల చేరి శ్రీవారిని దర్శించుకున్నట్లు తెలుస్తున్నది.

**విశేష ప్రయోజనాలుః**

తిరుమలకు ఉత్తరం, పడమర దిశల నుండి వచ్చు భక్తులకు సుమారు 40 కిలో మీటర్ల ప్రయాణ భారం తగ్గును. 40 కిలో మీటర్ల దూరం తగ్గట వలన ప్రత్యక్షంగా, భక్తులకు ఛార్జీలు, సమయం, శారీర ప్రయాసాలు తగ్గును. పరోక్షంగా వాహన ఇంధన ఖర్చు తగ్గి పర్యావరణ పరిరక్షణ జరిగి వాతావరణ కాలుష్యం గణనీయంగా తగ్గును. భక్తులు, పర్యాటకులు, సందర్శకులు, యాత్రికుల సంఖ్య పెరుగుటయే కాక పరోక్షంగా అనవసర వ్యయం తగ్గి ప్రభుత్వంనకు తిరుపతి తిరుమల దేవస్థానంకు ఆదాయం పెరుగును. ఈ మార్గం వలన చాలా మందికి ఉపాది అవకాశం కలుగును.

**ఈ అన్నమయ్య కాలిబాట ప్రస్తుతం ఉన్న దారుల కంటే నిరంతరం ఉపయోగపడు శాశ్వత మార్గం కాగలదుః**

భక్తుల భద్రాత, రక్షణ, వన్యప్రానుల సంరక్షణ నిమిత్తమై శ్రీశైలం అడవి మార్గంలో కంచె (ఫెన్సింగ్) వేసిన విధంగా ఈ అన్నమయ్య మార్గం 17 కిలో మీటర్ల వరకు తిరుమలకు కంచె వేసినచో యాత్రికులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

**తక్షణం తీసుకోవాల్సిన చర్యలుః**

వాస్తవ పరిస్థితులను, నైసర్గిక స్వరూపములనూ, ప్రయోజనములనూ, విశిష్టతలనూ దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే పరిశీలన జరిపి అవసరమైన సర్వేలను ఎట్టి కాలయాపన లేకుండా సత్వరం అంచనాలు, రూపకల్పనలు తయారు చేయాలని సట్టి నరసింహులు మెమోరియల్ ట్రస్టు ఛైర్మెన్ ఎస్. భారవి కోరారు. అలాగే కాల నిర్ణయక కార్యక్రమాలను రూపొందించి అవసరమైన నిధులు మంజూరు చేసి కాలిబాటను రాచబాటగా అభివృద్ధి చేయాలని తెలిపారు. గతంలో దివంగత నేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా అన్నమయ్య కాలిబాటకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశామన్నారు. తిరిగి ప్రస్తుత ముఖ్య మంత్రి కూడా పంపామని, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. దశాబ్దాలుగా ఎంతో నిర్లక్ష్యానికి అభివృద్ధికి నోచుకొని తాళ్లపాక అన్నమయ్య తొలి గడప దేవుని కడపపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద వహించి అభివృద్ధి పరచాలన్నారు. ఎంతో శ్రద్ద చూపి ఒంటిమిట్టలోని కోదండరామాలయాన్ని (రెండవ అయోధ్య) టూరిస్ట్ హబ్‌గా ప్రభుత్వ లాంఛనాలతో అభివృద్ధి పరుస్తూ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయాడని అన్నారు. కాబట్టి అన్నమయ్య కాలిబాటపై సత్వరమే చర్యలు చేపట్టి మార్గాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.

## కర్నాటక ఎన్నికల ప్రలోభాలపై దృష్టి సారించండి

### సరిహద్దు ప్రాంతాల్లో 11చెక్‌పోస్టుల ఏర్పాటు
### జిల్లా ఎస్‌పి గంగాధర్‌రావు

మదనపల్లెక్రైం, మే 2 ప్రభాతవార్త :



కర్నాటక ఎన్నికల ప్రలోభాలపై దృష్టి సారించాలని జిల్లా ఎస్‌పి ఆర్.గంగా ధర రావు సిబ్బందికి సూచించారు. మదనపల్లె పర్యటనలో భాగంగా మంగళ వారం మదనపల్లె-కర్నాటక సరిహద్దు ప్రాంత మైన చీకిలబైలు చెక్‌పోస్టును తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం డిఎస్‌పి కార్యా లయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌పి మాట్లా డుతూ కర్నాటకాలోఈనెల 10న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సరిహద్దు మండలాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించా మన్నారు. మదనపల్లె, రామసముద్రం, పెద్దతిప్పసముద్రం, బి.కొత్త కోట మండలాల్లో మొత్తం 11చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఈ మండలాల పరిధిలో 9మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు. పడమటి ప్రాంత మండలాల ప్రజలు చాలా వరకు కర్నాటకాలో నివాసం ఉండి జీవనం సాగిస్తున్నారన్నారు. మదనపల్లె, నీరుగట్టువారిపల్లెకు చెందిన చేనేత కార్మికులు కర్నాటకాలో మగ్గాలు నేస్తూ ఓటుహక్కు పొందారన్నారు. ఇటీవల నలుగురు వ్యక్తులు నీరుగట్టువారిపల్లెలో కుక్కర్లు పంపిణీ చేస్తుండగా రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేసి ఎన్నికల సామాగ్రి స్వాధీనం చేసుకొన్నారన్నారు. ఎన్నికలు ముగిసేవ రకు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. చెక్‌పోస్టులో వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. నగదు, మద్యం పంపిణీలపై నిఘా పెంచాలన్నారు. అన్ని వాహ నాలను తనిఖీ చేయాలన్నారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే వెంట నే పోలీసు లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. పట్టుబడినవారిని ఎవ రైనా ఉపేక్షించేది లేదని డిఎస్‌పి కేశప్ప అన్నారు. జాతీయ రహదారుల్లో మర మ్మత్తు పనులు చేపట్టి రోడ్డును వెడల్పు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల భూ వివాదాల గొడదవలు ఎక్కువైనట్లు చెప్పారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, జిపిఏలు తారుమారు చేసి నేరగాళ్ళు భూములను తమ పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకొని ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకొం టున్నారన్నారు. మదనపల్లెకు చెందిన కట్టా సులోచనపై వరుసగా చీటింగ్ కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి జైలుకు తరలి స్తున్నట్లు చెప్పా రు. దీంతో పాటు మద్యం, ఇసుక, ఎర్రచందనం, గంజాయి, గుట్కా ప్యాకెట్లు అక్రమ రవాణాపై దృష్టి సారించా మన్నారు. లాడ్జిలు, బార్ అండ్ రెస్టారెంట్లులో తనిఖీలు చేసి నేరస్థుల ఆట కట్టిం చాలని సిబ్బందికి సూచించారు. జూదం వ్యభిచారం ఇతర అసాంఘిక కార్యకలా పాలపై దృష్టి సారించాలన్నారు. మదన పల్లెల ట్రాఫిక్ సమస్య ఎక్కువుగా ఉందని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు కోసం ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎస్‌పి వివరించారు. కార్యక్రమంలో డిఎస్‌పిలు కేశప్ప, సుధాకర్, సిఐలు మురళీక్రిష్ణ, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## రామసముద్రం పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి



రామసముద్రం, మే 2 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాఎస్‌పి గంగా ధర్‌రావు మంగళవారం మండలం లోని కర్నాటక బార్డర్‌లో ఉన్న చెక్‌పోస్టులను తనిఖీ నిర్వహించారు. రామ సముద్రం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలిచారు. పెండింగ్ కేసులు తనిఖీ నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ కర్నాటక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బార్డర్ చెక్‌పోస్టులు తనిఖీ చేస్తున్నట్లు పేర్కొ న్నారు. చెక్‌పోస్టుల్లో ఎవరైనా మద్యం, నగదు వంటివాటితో పట్టుబడితే ఎంతటి వారినైనా క్షమించేది లేదన్నారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు డిఎస్‌పి కేశప్ప, సిఐ శివాంజనేయులు కలరు.

## తాండాలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

మైదుకూరు మే 2, ప్రభాతవార్త



మైదుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాటుసారా ప్రభా విత ప్రాంతమైన ముదిరెడ్డిపల్లి తాండాలో పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, సిబ్బంది సంయుక్తంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చారు. ఈ గ్రామంలో అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ లలితా దేవి, ఎస్.ఐ గణ మద్దిలేటి సిబ్బంది ఆధ్వర్యంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పి కె.కె.యన్ అన్బురాజ్ అదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాటుసారా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ ఎస్.ఐ ఘన మధులేటి గ్రామస్థులను హెచ్చరించారు.

## పీలేరు ఇన్‌చార్జి తహశీల్దారుగా ప్రదీప్

పీలేరు, మే 2 ప్రబాతవార్తః



పీలేరు మండల ఇన్‌చార్జి తహశీల్దా రుగా కే.ప్రదీప్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న తహశీల్దారు రవి బదిలీపై రాయ చోటి కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మొలకలచెరువు మండ ల డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న ప్రదీప్ ప్రస్తుతం పీలేరు ఇన్‌చార్జి తహశీ ల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని తెలిపారు.

## 600 లీటర్ల సారా ఊట ధ్వంసం...కేసు నమోదు



పీలేరు, మే 2 ప్రభాతవార్తః

ఎస్ఈబీ అడిషినల్ ఎస్‌పీ డాక్టర్ రాజ్‌కమల్ ఆదేశాలు మేరకు పీలేరు ఎస్ఈబీ సిబ్బంది అర్బన్ పీఎస్ సిబ్బంది, రాయచోటి డీటీఎఫ్ సిబ్బంది కలిసి పీలేరు మండలం మర్రిమాకుల తాండా గ్రామంనకు చుట్టుపక్కల గల అటవీ ప్రాంతంలో దాడులు చేయగా సుమారు 600 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం చేసి కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఈదాడిలో పీలేరుఎస్ఈబీ సీఐ గురు ప్రసాద్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ రత్న జాతీయ అవార్డు గ్రహీత

### దాదాస్ రవిని అభినందించిన డీఎస్పీ



కడప వైద్యవిభాగం, మే 2, ప్రభాతవార్త:

కడప నగరంలోని డీఎస్పీ కార్యా లయంలో నూతన డీఎస్పీ ఎస్.ఎం.డి. షరీఫ్‌ను అంబేద్కర్ రత్న జాతీయ అవా ర్డు గ్రహీత దాదాస్ రవి కలిసి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ దాదాస్ రవికు అంబేద్కర్ రత్న జాతీయ అవార్డు లభించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే దాదాస్ రవి మాట్లాడుతూ డీఎస్పీగా కడప నగరానికి విచ్చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ దాదాస్ సేవాసంస్థలో సేవలం దిస్తున్నానని సింగర్‌గా కూడా ప్రజలచే మన్ననలు పొందడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్య క్రమంలో సంస్థ డైరెక్టర్ విక్రం కుమార్, మేనేజర్ అరుణ్, నిఖిల్ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్, గేమ్సలలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

కడప వైద్యవిభాగం, మే 2, ప్రభాతవార్త:

కడప నగరంలోని మామిళ్లపల్లె, రిమ్స్ వద్ద ఉన్న మౌంట్ ఫోర్ట్ స్కూల్‌లో మే 2వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు స్పోర్ట్స్ మరియు గేమ్స్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నామని సాయి కోచ్ ఆర్గనైజర్ దేవా ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవు లలో తమ సమయాన్ని వృథా చేసుకో కుండా భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించే లాగా తయారు కావాలన్నారు. ఈ కోచింగ్ క్యాంప్‌లో 8 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వరకు అన్ని పాఠశాలల విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన వచ్చని తెలిపారు. అథ్లెటిక్స్, చెస్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, ఫిట్నెస్, త్రోబాల్, టెన్నీకాయిట్, కరాటే, మెడిటేషన్ ఆటలలో శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. శిక్షణలో పాల్గొనే వారు 8008227998 నంబరును సంప్రదిం చాలన్నారు.

## పేదలకు అండ వైఎస్ఆర్ బీమా

### మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ సుబ్బారెడ్డి



గోపవరం,మే 2 ప్రభాతవార్త;

పేదలకు అన్ని విదాలా అండగా వైఎస్ఆర్ భీమా పదకం అందు బాటులో ఉంటుందని మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ నాగం సుబ్బారెడ్డి అన్నారు. మండలం లోని ఆరోగ్యపురంలో నివాసం ఉంటున్న నూనే సురెంద్ర అనే వ్యక్తి అనారోగ్యం తో మృతి చెందాడు.ఈయన దహన సంస్కారాల కోసం వైఎస్ఆర్ భీమా క్రింద రూ,10000 మృతుని భార్య సువర్ణకు అందచేసారు,ఈ సొమ్మును వైస్ చైర్మెన్ సుబ్బారెడ్డి,మడకలవారిపల్లె సచివాలయం వెల్పేర్‌సెక్రటరీ శ్రీనివాసు చేతుల మీదుగా అంద చేసారు. కార్యక్రమంలో పారిసుద్యం కార్యదరి ్శ సుబ్బారెడ్డి, వాలెంటర్లు ప్రసన్నకుమార్, నరసింహారెడ్డి, పుల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌పికి వినతి



మదనపల్లెక్రైం, మే 2 ప్రభాతవార్త:

ఉద్యోగంలో ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించాలని కోరుతూ సచివా లయ మహిళా పోలీసులు మంగళవారం జిల్లా ఎస్‌పి గంగాధర్‌రావును కలసి వినతిపత్రం అందజేశారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు మాట్లాడుతూ తాము పోలీసులమైనా మెడికల్, రెవెన్యూ, పంచాయితీ రాజ్ శాఖలకు సంబంధించిన విధులు నిర్వహించాల్సి వస్తొందన్నారు. వారు చెప్పినట్లు విధులు నిర్వహిస్తున్నా ఫలితం లేకుడా పోతోందన్నారు. ఆశాఖల అధికారులు, సిబ్బంది నుంచి ఒత్తిళ్ళు వేధింపులు, ఎక్కువైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా ఉద్యోగ రిత్యా, అన్ని సమస్యలు ఎదుర్కొంటున్నామని ఎస్‌పికి వివరిం చారు. దీనిపై స్పందించిన ఎస్‌పి గంగాధర్‌రావు మాట్లాడుతూ మహిళా పోలీ సులు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డిఎస్‌పిలు కేశప్ప, సుధాకర్, సిఐలు మురళీక్రిష్ణ, సత్యనారా యన, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సిఎం కావాలి

### - రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా



రాయచోటి టౌన్, మే 2ప్రభాతవార్త:

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్ర బాబునాయుడు సిఎం కావాలని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో రాయచోటి పట్టణం 21వ వార్డు నందు ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజలు పడుతున్న బాధలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర ధరలు, ఇంటి పన్నులు, ఆర్సీ టి ఛార్జీలు, కరెంట్ ఛార్జీలు, పెంపులతో సామాన్యుడి నడ్డి విరుస్తున్న ఈ వైసిపి ప్రభుత్వాన్ని తొందరలోనే తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలి పారు. టిడిపి ప్రభుత్వం హయాంలో ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం, కల్పించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిటి ఇన్‌ఛార్జ్‌లు అమీర్జాన్ అబూజర్, రాజంపేట పార్ల మెంటరీ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డెయ్య, తెలుగు యువత నాయకులు అలి యాస్ హుస్సేన్, హర్షద్, సల్మాన్, మల్లికార్జున, దావుద్, రమణ పాల్గొన్నారు.

## టిట్కో ఇండ్ల వద్ద మాజీ ఎమ్మెల్యే సెల్పీ చాలెంజ్

మదనపల్లె, మే 2 ప్రభాతవార్త :



టిట్కో ఇండ్ల వద్ద మదనపల్లె మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ దొమ్మలపాటి రమేష్ మంగళవారం సెల్పీ చాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం హాయంలో టిడ్కో ఇండ్ల నిర్మాణ పనులు 90శాతం పూర్తి చేస్తే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 10శాతం పనులు కూడా పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. నాలుగేళ్ళ వైకాపా పాలనలో టిడ్కోఇండ్లను పూర్తిగా విస్మరించా రన్నా రు. పేదల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిట్కో ఇండ్లు నిర్మాణ పనులు చేపడితే ప్రస్తుత ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రభుత్వ పదవీకాలం ముగిసేలోపే పదిశాం పనులు పూర్తి చేసి పేదలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

## జిల్లాలో ఆర్టీసి ఓఆర్‌లో మొదటిస్థానం



మదనపల్లె, మే 2 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలో మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో ఓఆర్‌లో మొదటి స్థానం లో నిలిచిందని డిపో మేనేజర్ ఎం. వెంకట రమణారెడ్డి తెలిపారు. మంగళ వారం డిపో ప్రాంగణంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సమిష్టికృషితో జిల్లాలో డిమో అన్ని విధాల ప్రథమ స్తానంలో ఉందన్నారు. కెంఎపిఎల్‌లో రెండవ స్థానం సాధించడం జరి గింద న్నారు. ఇదేస్పూర్తితో అన్ని రంగాల్లో ముందుంజులో ఉండాలన్నారు. ఈనెల 4న అరుణాచలం, తిరున్నామలై, శైవక్షేత్రం గిరి ప్రదక్షణ సందర్భంగా రెండు డీలక్స్ బస్సులు, నాలుగు ఎక్సప్రెస్ బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణీకులు, భక్తుల సౌకార్యర్థం ఏపిఎస్‌ఆర్‌టి సర్వీసులు నడపుతామన్నారు.

## గంగమ్మ ఆలయం భూములు వెలికి తీసేంత వరకు దీక్ష



లక్కిరెడ్డిపల్లె, మే 2, ప్రభాతవార్త:

అనంతపురం గ్రామంలో వెల సిన గంగమ్మ దేవస్థానం చుట్టూ ఆక్ర మణలు చేసుకున్న స్థలాలను అలాగే గంగమ్మ తల్లి భూములను ఆక్రమణ ల నుంచి వెలికి తీసేంత వరకు దీక్ష కొనసాగిస్తామని గంగమ్మ తల్లి భూముల పరిరక్షణ సమితి కన్వీనర్ కొండూరు వెంకట రామరాజు, బీహెచ్‌పీ ప్రఖండ అధ్యక్షులు ఎన్ఆర్ ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డి పల్లె తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ దేవాలయం చుట్టూ ఉన్న ప్రభుత్వ స్థలాలను గంగమ్మ తల్లి గుడి పేరిట ఉన్న భూములను వెలికి తీసి వారికి పట్టాదారు పాసుబుక్కులు మంజూరు చేసి గుడికి అప్పజెప్పాలని వారు కోరారు. రాయల సీమంలోనే తలమానికంగా ఉన్న గంగమ్మ ఆలయాన్ని చుట్టూ ఆక్రమణ చేసుకొని కొంత మంది ఇళ్లు వ్యాపారాలు చేసు కుంటున్నారని అమ్మవారి భూములు ఆక్రమించుకొని గుడికి దారావత్తం చెల్లించ కుండా ఇష్టానుసారం అనుభవించుకుం టున్నారని వారన్నారు. జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకొని ఈ అక్రమాలలో తొలగించి అమ్మవారి భూములను అమ్మవారి పేరట రాయించాలని వారు కోరారు. వీరికి మద్దతుగా వందేళ్లపల్లి మాజీ ఎంపీటీసీ ఆర్.రాజేంద్రరెడ్డి ఉన్నతల మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ టీడీపీ మండల ఇన్‌ఛార్జి ఈశ్వరరావు, కృష్ణ దప్పేల్లి రవిరెడ్డి, మాజీ సర్పంచ్ రాయుడు తిరుపతి శ్రీరాములు వెంకటరమణ, అబ్బాస్ అలీఖాన్, టీవీ రమణ, గంపల ఆంజనేయులు, నల్లగాళ్ల గంగాధర శంకరప్ప, సీపీఐ జిల్లా నాయకులు సిద్దిగల శ్రీనివాసులు సెల్లు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అబ్బవరం హరిబాబు, బాల రాజు, సీహెచ్‌సీ నాకులు భాస్కర్‌రెడ్డి, ఉద్యోగ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.ప్రసాద్ యాదవ్ సంఘీభావం తెలిపారు.

## శ్రీచౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టలో ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి



సంబేపల్లె, మే 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రెడ్డివారిపల్లె పంచాయతీ కొత్తపల్లిలో జరిగిన శ్రీచౌడే శ్వరిదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. చౌడేశ్వరిదేవి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాటు చేసిన హోమాలలో ఆయన పాల్గొని వారితో ప్రత్యేక పూజ లు గావించారు. తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలల్లో భక్తి భావాలు పెంపొందించుకుంటే ఐకమత్యం అభి వృద్ధి ముఖ్యంగా ప్రజల్లో ఈర్షద్వేషాలు పోయి ప్రజలు సుఖసంతోషాలతో ఉంటా రన్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చిన్నరెడ్డి యాదవ్ నూరు ఎకరాల రంగారెడ్డి గోపినాథ్, రెడ్డి భాస్కర్‌రెడ్డి, బయారెడ్డి, నాగార్జున నాయుడు, సుబ్బరాజు పాల్గొన్నారు.

## హంస వాహనంపై అగస్తేశ్వరస్వామి

ప్రొద్దుటూరు అర్బన్, మే 2, ప్రభాతవార్త



పట్టణ నడిబొడ్డున వెలసిన అగస్త్యే శ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి నిర్వహి స్తున్న వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం గంగా గౌరీ సమేత అగస్త్యే శ్వరస్వామి వారికి హంస వాహన సేవ నిర్వహిం చారు. ముందుగా ఆలయంలోని అగస్త్యే శ్వర స్వామి, రాజరాజేశ్వరీ దేవి, గణపతి, కుమార స్వా మి, అయ్యప్ప స్వామి, భీమలింగేశ్వర స్వామి, పార్వతీ దేవి, సీతారాముల మూలవిరాట్టులకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం హంస సేవ నిర్వహించారు. సాయం త్రం 6 గంటలకు తిరుపతి యడవల్లి యశ్వంత్‌కుమార్ బృందం వారు అన్న మాచార్య సంకీర్తనలు నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## 14న ముస్లిం ఐక్యవేదిక సమావేశం

### - సయ్యద్ సలావుద్దీన్ పిలుపు



కడప వైద్యవిభాగం, మే 2, ప్రభాతవార్త:

ఈనెల 14న ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో తిరుపతిలో జరుగుతున్న సమా వేశాన్ని విజయవంతం చేయాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గోడ పత్రాలను వారు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ తిరుపతి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో ముస్లిం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లింలు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ముస్లింలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు తప్ప అభివృద్ధి మాత్రం చేయడం లేదని మండిపడ్డారు. తిరుపతిలో జరిగే ఈ సమావేశాన్ని ముస్లింలు పాల్గొని ఈ సమావేశాలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జాఫర్ పులి, జాయింట్ సెక్రటరీ సయ్యద్ నూర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్య ద్ ఖలీల్, మదనపల్లి అధ్యక్షులు ఫయాజ్, నజీర్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



కలికిరి, మే 2, ప్రభాతవార్త:

మండలంలోని పల్లవోలు పంచా యతీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం ఎంపీ డీవో గంగయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా పనుల వద్ద కూలీలకు కల్పిస్తున్న మంచినీటి వసతి పైన సౌకర్యాలపై ఎంపీడీవో ఆరా తీశారు. అనంతరం పంచాయతీలో జరుగుతున్న ట్రెంచ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలనుద్దేశించి ఎంపీ డీవో మాట్లాడుతూ తమ గ్రామాల్లో పనులు లేవని కూలీలు వలస వెళ్లకుండా తమ గ్రామాల్లోనే పనులు కల్పించి ఆదుకోవడమే ఉపాధి పథకం పనుల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఉపాధి పనులు చేస్తామని ఎంత మంది వచ్చి అడి గినా వారికి పనులు కల్పించడం జరుగుతుందని ఉపాధి హామీ పథకం పను లను పంచాయతీలలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

## నిరుపేదలకు అన్నదానం..




కడప కార్పొరేషన్, మే 2, ప్రభాతవార్త:

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బి.ఎన్.ఆర్.ఫౌండేషన్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమని కేంద్ర ప్రభుత్వ పథకాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ సింగారెడ్డి రామ చంద్రారెడ్డి, డా.కృష్ణకిశోర్‌రెడ్డి అన్నారు. అలాగే నిరుపేదలకు అన్నదానం చేయడం మెచ్చుకోదగ్గ విషయమన్నారు. మంగళవారం కడప జడ్పీ దగ్గర బీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్‌తో కూడిన చలివేంద్రంను బాలాజీ వైద్యశాల అధినేత డా.కృష్ణారెడ్డి, కేంద్ర ప్రభుత్వ పథకాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ సింగారెడ్డి రామచంద్రారెడ్డిలు ప్రారం భించి మజ్జిగ ప్యాకెట్లు కూడా పంపిణీ చేశారు. ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో స్వర్గీయ బీచు నాగేశ్వర రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి బీచు అక్కయ్య కోడలు బబీచు వీణా వాణి మనువడు బీచు ధన్విత్‌కుమార్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు. అనంతరం ఆజాద్‌నగర్‌లోని బృందా వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పలు కూడళ్లలో ఆధరణ లేని నిరుపేదలకు, వికలాంగులకు అన్న దానం చేశారు. బీఎన్ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బీచు నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లా డుతూ మా తండ్రి స్వర్గీయ బీచు నాగేశ్వర రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎన్ఆర్ ఫౌండేషన్ వాలంటీర్లు ఎం.శ్రీనివాసులురెడ్డి, వై.హరి నారాయణరావు, వి.సుబ్బరాయుడు, కమల్ బాషా, రాజశేఖర్, హరిబాబు, బీచు శివ నాగిరెడ్డి, ఎం.లక్ష్మీ నరసిం హులు, బీచు హిమ శివశంకర్‌రెడ్డి, రామకోటిరెడ్డి పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు




కడప క్రైం, మే 2, ప్రభాతవార్త:

సి.కె.దిన్నె మండలం కడప టు రాయచోటి ఘాట్ రోడ్డులోని 4వ మలుపు వద్ద ఏప్రిల్ 29న గుర్తు తెలియని మగ శవం లభించడంతో సి.కె.దిన్నె పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు సదరు మగ శవం దువ్వూరు మండలం చిన్నసింగపల్లె గ్రామానికి చెందిన బి.చిన్నపుల్లారెడ్డిగా చింత కొమ్మదిన్నె పోలీసులు గుర్తించడం జరిగింది. వారి వివరాల మేరకు బొమ్ము రాజ శేఖర్‌రెడ్డి తన తండ్రి బొమ్ము చిన్న పుల్లారెడ్డి మృతి చెందడంతో ఆర్థికంగా ఇబ్బం దులు ఉండడంతో 4వ మలుపు వద్ద బాడుగ ఆటో తీసుకొని లోయలో పడేయడం జరిగింది. తన తండ్రి చనిపోయిన తరువాత కూడా తన తండ్రి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అతనినిపై సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి అతన్ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. కడప జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలియజేయడం ఏమనగా తల్లిదండ్రుల ఆరో గ్యం పట్ల, పోషణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి తల్లిదండ్రులను సరిగా చూసు కోకపోయినా చనిపోయిన తరువాత అంత్యక్రియలు చేయకుండా శవాలను ఎక్కడ పడితే అక్కడ పడేసి నిర్లక్ష్యంగా వ్యహరించినట్లయితే వారిపై చట్ట ప్రకారం కేసు లు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం వహించే వారి పిల్లలను ఈ సందర్భంగా హెచ్చరించారు.

